క్లుప్తంగా

విత్తన బంతుల తయారీ

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామ లయన్స్‌క్లబ్‌వారు స్థానిక సరస్వతి విద్యాలయం విద్యార్థుల సహకారంతో శుక్రవారం విత్తన బంతులు తయారు చేయించారు. అనంతరం మండలంలోని వరదకాలువ కట్టపై వెదజల్లించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ... మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. వరదకాలువపై మొక్కలు పెంచడానికి విత్తన బంతులను వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేశ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు



పరీక్షలు చేస్తున్న డాక్టర్

చొప్పదండి: జవహర్ నవోదయ విద్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత మెరుగు పరుచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఆహార నియమాలు సూచించడంతో పాటు వ్యాయామం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు సురేశ్, శైలేంద్ర, ప్రతిభ, సిబ్బంది రాజశేఖర్, ఏఎన్ఎం సారిక, ప్రమీల పాల్గొన్నారు.

రోడ్డు పనులు నిలిపివేయాలి



ఎంపీడీవో శంకర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు అంజిరెడ్డి, శ్రీశైలం తదితరులు

గన్నేరువరం: గన్నేరువరం మండలం గుండ్లపల్లిలోని రంగాపురం కుంట మీదుగా శ్మశాన వాటికకు నిర్మిస్తున్న రోడ్డు పనులు నిలిపివేయాలని ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహాచారికి శుక్రవారం సీపీఐ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ముందస్తు సమాచారం లేకుండా జేసీబీ సహాయంతో రోడ్డు నిర్మిస్తున్నారని, రైతుల పొలాల మధ్యలో నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులతోటి మాట్లాడి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పంటలు ధ్వంసం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారిర్తి శ్రీనివాస్, మండల యువజన నాయకులు ఆంజనేయులు, నాయకులు, రైతులుకొమురయ్య, పంబాల అంజయ్య పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం



సర్టిఫికెట్లు, బహుమతులతో విద్యార్థులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్, అమెజాన్ సంయుక్తంగా డిజిటల్ ఈక్వలైజర్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు డిజిటల్ సాంకేతికత ఉపయోగించే విధానం, కోడింగ్‌కు సంబంధించి ప్రాజెక్టులను ప్రదర్శించడం వంటి అంశలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, ఫౌండేషన్ ప్రతినిధులు మహ్మద్ ఉమర్, షేక్ వసీం, మహమ్మద్ హబీబ్, నాగరాజు,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

యూత్‌కాంగ్రెస్ ఆవిరర్భావ దినోత్సవం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం బస్టాండ్ ఆవరణలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సజ్జద్ మహమ్మద్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.అనంతరం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలను పంపిణీ చేసి మొక్కలను నాటారు. నాయకులు పర్శరామ్‌గౌడ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: పుట్ట వద్ద మహిళల పూజలు



హుజూరాబాద్: శ్రీనాగేంద్రస్వామి ఆలయంలో..



రామడుగు: వెలిచాలలోని నాగదేవత దేవాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్‌లో పూజలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం నాగులపంచమిని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగదేవత విగ్రహాలతోపాటు పలు ఆలయాల్లో పూజలు చేసి పుట్టలో పాలుపోశారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ స్కూల్‌లో విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లగా చూడాలని వేడుకున్నారు. పూజారులు పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శంకరపట్నం: కొత్తగట్టులో..

సైన్స్‌ల్యాబ్‌కు ఎమ్మెల్యే భూమి పూజ

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి అల్గునూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమిపూజ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. బడ్జెట్‌లో పదిశాతం నిధులు విద్యకు కేటాయించామని, దశాబ్దకాలంగా పదోన్నతి, బదిలీలకు నోచుకోని ఉపాధ్యాయులకు అధికారంలోకి వచ్చాకే ప్రమోషన్లు, బదిలీలు చేశామని, పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. పాఠశాలల్లో స్కావెంజర్ల ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈమేరకు బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాలలకు అప్పగించిందన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలకు నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. స్కూల్ ప్రహరీకి నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.పర్శరాములు, ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్, కాసు మహేందర్ రాజు, కె.రజిత, పి.నిర్మల, సీమ, ఎ.అంజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యులు, అధికారులు

జమ్మికుంట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ మహోన్నత పటేల్ అన్నారు. వావిలాల, నగురం, పాపక్కపల్లి, నాగారం గ్రామాలకు చెందిన గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, లాభాలు వివరించారు. మండలంలోని వావిలాల పీహెచ్‌సీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నవీన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, కార్యదర్శి రాము, ఏఎన్ఎంలు, ఆశా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వాలి

మానకొండూర్‌రూరల్: బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం అందించాలని రూరల్ సీడీపీవో శ్రీమతి అన్నారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభలో మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధుల నియంత్రణ, నార్మల్ డెలివరీ, పరిశుభ్రత గూర్చి వివరించారు. పరిసరాలు శుభ్రంగా లేకుంటే వ్యాధుల బారిన పడతారని వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, డాక్టర్ మైతిలి, కార్యదర్శి అనిత, ఆశకార్యకర్త, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం వద్దు

సైదాపూర్: పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వీధుల్లో చెత్తాచెదారం వేయొద్దని, మురుగుకాలువలు నిత్యం శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల అధికారులతో గ్రామాల్లోని సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్యం అందించాలని సూచించారు. గ్రామాల్లో వీధిలైట్లు, పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాలన్నారు. సైదాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగిరి, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ప్రారంభం

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లి లో ఇటీవల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించారు. శుక్రవారం విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఎంఈవో మధుసూదనాచారి విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కొనసాగింది. ఈసందర్భంగా శుక్రవారం మొక్కలు నాటి పర్యావరణం కాపాడుకుందామని ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దోమల నియంత్రణకు ఇంటిచుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మొక్కలను వృక్షాలుగా పెంచితే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, లెక్చరర్లు, టీచర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటి నీరు పోస్తున్న హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, తదితరులు



చొప్పదండి కళాశాల ఆవరణలో...

ఇళ్లపై జెండా ఎగరేద్దాం

హుజూరాబాద్: ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి నరసింహారాజు అన్నారు.

ఇల్లందకుంట: హర్ ఘర్ తిరంగ్ విజయవంతం చేయాలని బీజేపీ ఇల్లందకుంట మండల సంస్థాగత ఇన్చార్జి బింగి కరుణాకర్ పిలుపునిచ్చారు.

జమ్మికుంట: ఇళ్లపై జెండా ఎగురవేద్దామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు పిలుపు నిచ్చారు.

మానకొండూర్: హర్ ఘర్ తిరంగాను ప్రజలు ఉత్సాహంగా జరుపుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, భాస్కరాచారి అన్నారు.

చిగురుమామిడి: ఏళ్లుగా ప్రజలు హర్ ఘర్ తిరంగాను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ అన్నారు.

క్రైం వార్తలు

● **వ్యక్తిపై ఫిర్యాదు**

జమ్మికుంట: పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్‌గౌడ్ పట్టణంలోని పెరరు బండ సర్వే నంబర్ 467లోని స్థలం కబ్జాకు గురైందని తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. మా జోలికి వస్తే చంపుతామని బెదిరంపులకు గురిచేస్తూ ఓ వ్యక్తి సోషల్ మీడియాలో మెసేజ్‌లు పెట్టాడని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతికి శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఆ వ్యక్తి అమెరికాలో ఉంటూ పట్టణంలో భూ కబ్జా పాల్పడుతున్నాడని, అనుచరులతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అక్బర్ పాషాకు సైతంకు ప్రాణభయం ఉందని, రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

● **చికిత్స పొందుతూ మృతి**

జమ్మికుంట: ఆత్మహత్యాకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపిన వివరాలు.. మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన పెండ్లి సతీష్‌రెడ్డి (34) వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పంటలు సరిగా పండకపోవడంతో అప్పుల పెరిగాయి. దీంతో మద్యానికి బానిస అయ్యాడు. జూలై 27న పురుగు మందుతాగి సేవించగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, సతీశ్‌రెడ్డి భార్య దేవిక ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

సిరిసేడులో...

ఇల్లందకుంట: కాలుజారి కిందపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్సైరాజ్‌కుమార్ తెలిపిన వివరాలు..మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన రేణుకుంట్ల రాధమ్మ (71) గురువారం ఉదయం ఇంటిముందు కాలు జారి కిందపడగా తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందిందని, మృతురాలి కుమారుడు రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

● **అధికారుల విచారణ**

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో సర్వే నంబర్ 467లోని ప్రభుత్వ భూమిపై తహసీల్దార్ రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ సర్వేయర్ ఫయాక్ అలీ, జమ్మికుంట సర్వేయర్ మనోజ్ విచారణ చేపట్టారు. తహసీల్దార్ తెలిపిన వివరాలు... కొంతకాలంగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వెలువడ్డాయని, అధికారులు సర్వే నిర్వహించేందుకు రాగా స్థానికంగా కొంత మంది అడ్డుకునే ప్రయత్నం చేశారని, స్థానికులకు సమస్య ఉంటే దృష్టి తీసుకురావాలి కానీ అడ్డుకోవద్దన్నారు. వారం రోజులు సమయం ఇవ్వాలని, ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదులందాయని, పట్టా, ప్రభుత్వ భూమి పక్కపక్కన ఉందని పట్టాదారులకు నోటీసులు అందజేసి విచారణ చేపడతామని వివరించారు.

● **ఆర్టీసీ బస్సు– బైక్ ఢీ**

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఆర్టీసీ బస్సు-బైక్ ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. నిజామాబాద్ డిపోకు చెందిన బస్సు వరంగల్ వైపు వెళ్తుండగా కేశవపట్నం నుంచి తిమ్మాపూర్‌కు బైక్‌పై వెళ్తున్న ఏనుగుల శ్రీనివాస్‌ను బస్సు ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్‌ను 108లో కరీంనగర్ ఆస్పత్రికి తరలించామన్నారు.

● **సెల్‌ఫోన్ అప్పగింత**

జమ్మికుంట: పోయిన సెల్‌ఫోన్‌ను సేకరించి శుక్రవారం బాధితుడికి అప్పగించామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన వీర్ల రవి నాలుగు నెలల క్రితం ఫోన్ పోగొట్టుకోగా ఫోన్‌కు సంబంధించిన వివరాలతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీతో ఫోన్ పట్టుకున్నామన్నారు.


ఆదివాసీ దినోత్సవం



గణేశ్‌నగర్‌లో జెండా ఆవిష్కరణ

హుజూరాబాద్: తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు కూతాడి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీలు ఉన్నప్పటికీ అందులో ఆదివాసి ఎరుకల తెగ విద్యా ఉద్యోగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. పట్టణంలోని గణేశ్‌నగర్‌లో ఆదివాసి తోటి (బర్దుగోండ్) సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. జెండావిష్కరించి ఆదివాసీ ఆరాధ్యుడు కొమురం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఆధ్యాత్మికం



రామడుగు: రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పోచమ్మ, నల్లపోచమ్మ నూతన ఆలయాల నిర్మాణం భాగంగా శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలను గ్రామానికి చెందిన దాతల సహకారంతో నిర్మిస్తున్నామని దేవాలయాల నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

బంగారు నగలు బహూకరణ

గన్నేరువరం: మండలంలోని కాసంపేట శ్రీమానసాదేవి ఆలయానికి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలవారు సుమారు రూ.మూడులక్షల తొంభైవేల విలువల బంగారు నగలను శుక్రవారం అందజేశారు. బద్దం మల్లారెడ్డి మల్లవ్వ, ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డిస్వప్న అనే దంపతులు అమ్మవారికి కానుకగా నగలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్న నరసింహారెడ్డి, అర్చకులు పెండ్యాల అమర్‌నాథ్‌శర్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్‌పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యాశవంతపూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్‌పూర్ టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్(మంగళ, శుక్రవారాలు)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యాశవంతపూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



రామడుగు: బస్టాండ్ ప్రాంతంలో వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉంది. విచ్చల విడిగా తిరుగుతూ ప్రజల మీదికి వస్తూ కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాల వెంట పడుతున్నాయి. దీంతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం వీటి బారినుంచి రక్షణ చర్యలు చేపట్టాలి.

– రాళ్లబండి శ్రీనివాస్‌రెడ్డి, వెదిర, రామడుగు

వాట్సప్ చేయండి.. మా ఫోన్ నంబర్ : 98484 08781

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం అందిన సమాచారం మేరకు.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	00	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	00	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	00	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	00	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	00	560
నందీశ్వర సూట్స్	00	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	00	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	01	336

– వేములవాడ

లోకల్ వాయిస్

ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలి



రామడుగు: వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ పథకం వర్తింపజేయాలి. రేషన్ కార్డు ప్రకారం కాకుండా రుణాలు తీసుకున్న వారికి పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలి.

– దాసరి రాజేందర్‌రెడ్డి, గోపాల్‌రావుపేట

బోనస్ అందించాలి

రామడుగు: పాడి రైతులకు గతంలో ప్రభుత్వం లీటర్‌కు ఒక్కసారి నాలుగు రూపాయల బోనస్ అందజేసింది. మళ్లీ బోనస్ ఇవ్వడం లేదు. దీంతో రైతులకు పాల ధర గిట్టుబాటు కాకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహించడం కోసం ఐదు రూపాయల బోనస్ అందించి ఆదుకోవాలి.

– లక్ష్మీనర్సయ్య, డెయిరీ నిర్వాహకుడు, వెదిర

నేడు విద్యుత్ సరాఫరా బంద్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, కొండపల్కల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకూ విద్యుత్ సరాఫరా నిలిపివేయనున్నామని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ మొగురం రమేశ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నియామకం

వీణవంక: యూనైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర కన్వీనర్ ఆదేశాల మేరకు వీణవంక మండల కమిటీకి జిల్లా బాధ్యులు గూడూరి స్వామిరెడ్డి నియామక పత్రాలను అందజేశారు. గౌరవ అధ్యక్షుడిగా రఘునాథ్‌రెడ్డి, కన్వీనర్‌గా గూటం సమ్మిరెడ్డి, కో కన్వీనర్‌గా అడిగొప్పుల వెంకన్న, కోశాధికారిగా తిరుపతి, సలహాదారులుగా నాంపెల్లి రాములు, పీటవేణ సంపత్, ప్రచార కార్యదర్శిగా దాడ అనిల్ నియామకమయ్యారు.కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, నియోజకవర్గ కన్వీనర్ రావుల రాజేశం, జనార్దన్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, కోమాల్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, సంపత్, నరసింహారెడ్డి ఉన్నారు.